కవితా కౌముది

# చేయూత

విన్నకోట రవిశంకర్

ఎంత సంగీతంతో కడిగితే
ఈ ఆత్మదీపం
బాహ్య ప్రపంచపు మసి వదిలి
మళ్ళీ తళతళ లాడుతుంది?

ఎన్ని స్వరాలతో మంత్రిస్తే
ఈ కోతి  మనసు
పాము పడగై
ఏకాగ్రతతో నిలుస్తుంది ?

అంతరంగపు చీకటిలో
అలమటిస్తున్న వాడికి
నీ వంతు సాయంగా
ఒక వెలుగు రెక్క తీసావు.

అపశబ్దాల అరణ్యంలో
దారి తప్పిన వాడికి
నీ పాటతో
ఒక కాలిబాట వేసావు .

నీ ప్రయత్నం నువ్వు చేసావు.

★★★

**मदद**

कितने संगीत से धोने पर
आत्मा का यह दीप
बाहरी दुनिया की मैल छुड़ाकर
फिर से जगमगाएगा ?

कितने सुरों के जादू से
यह बंदर -सा मन
एकाग्रता से
सांप का फन उठाएगा ?

भीतर के अंधेरे में
पीड़ा से छटपटानेवाले को
तेरे हिस्से की मदद
प्रकाश का एक पट खोला है |

अपस्वरों के अरण्य में
मार्ग खोनेवाले के लिए
तेरे गीत से
एक पगडंडी बनायी है |

तू ने बेशक अपनी कोशिश की !

అనువాదంః చాగంటి తులసి

## సైరంధ్రి
మూలంఃడా.వినోద్ కుమార్ జోషి
అనువాదంః డా.సి.భవానీదేవి

ఒకటవ సర్గ :
వివశసంధ్యలో నిరాలంబ గగనం
నిస్పంద నిగూఢ సమీరం
అధోముఖమై నిలిచిన యువతి
వ్యగ్రమానస సంకలిత!

తనపేరునే తలచుకుంటూ
నిట్టూరుస్తున్నది సైరంధ్రి
హస్తినాపుర సామ్రాజ్ఞికి
ఎన్నడెరుగని అవమానం!

విరాటనగరం, విరాటరాజ
అజ్ఞాత అనూహ్య దేశం
అసలు దాచిన రహస్యరూపం
-2-
ఆబద్ధ అసత్యవేషం !

అడుగులు సాగటంలేదు
చకోరనేత్రాలు సుంతయినా నవ్వవు
నియతిగ్రస్త, రూపు మాసిమాయనిది
విచలిత కలిన మానసి !

నిజమా.. మోసమా ?
ప్రతిక్షణమనంత భ్రాంతి
భయపడుతున్న లోచీకటి
కలిగే రోజు ఎప్పటికి ?

★★★★

## మధురోహలు
## డా.మూర్తి జొన్నలగెడ్డ

అందమైన నీవు అటు తిరిగిన నేమి
కాడ వంటి నీ నడుము వంపు
కాదా మరి నా కంటికి ఇంపు!



ఎన్నెన్ని అందములు మోయుచు
నీ వటుల వాలితివోయన్న
తలపుల బరువుకు నా మనసు కృంగె

నిన్ను సోకిన గాలి కూడ మధురమాయె
అదియు పీల్చిన నే నిలువ జాలను
మాని వేసిన మరి మన్న జాలను

కరుణ చూపగ ఏ పిల్ల తెమ్మెరయో
కనులు పండగ, నీ సొగసు చూపిన
నీ మధువు గ్రోలుట నాకు ఊరట

అటు తిరిగిన నీవో
ఇటు తిరుగని ఆ గాలో
కనికరించిన సరి

లేకున్న అంతటితో నేను సరి
సరి, సరి, దివినైనా భువినైనా
నా 'మధు'రోహలు నిజమైన సరి!

★★★

# భ్రమణజీవి

వారాల ఆనంద్

నా మనసేమిటో
ఉన్న చోట వుండదు
ఏ ఒక్క చోటా నిలబడదు

ఎప్పుడూ గోడక్కొట్టిన బంతిలా తిరిగొస్తుంది

నీటిలోకి ఒడ్డుపైకి మార్చి మార్చి
ఎగుర్తుంది దుముకుతుంది

ఒక తటాకం నుంచి మరి తటాకంలోకి
ప్రయాణిస్తుంది

ఈ మనసు అనంత ప్రేమ లోకం లో
నిరంతర భ్రమణ జీవి

మనసుదేముంది కానీ

యుగాలుగా మనిషే
పొట్ట చేతపట్టుకున్న
నిరంతర వలస జీవి

★★★

# రసరేఖలు శ్రీధర్ బచ్చోటి

కలలు కనుచుందునెపుడు స్వర్గమ్ము గూర్చి
స్వర్గమన దేవతల నివాసమ్మె యగునొ
తలపుకందని యద్భుతధామమేమొ
ఏమి కావలె నాకట్టి సీమ యందు

ఆమరవర్యుల మణికిరీటములు గావు
తరళహేమభూషణధగద్ధగలు కావు
హృదయమునకేది సముచితమదియె వలయు
ఏది వలదని నుడివెడునెడద వలయు

కోరికలు తీరుటకచట కొదవ యేమి?
ఏది కోరినగాని సిద్ధించు గాదె!
ఇంక కోర్కెలు లేనట్టి హృదయమేల?
ఏలనన్నచో మదికి సంతృప్తి లేక

ఎన్నడును దేనికో తపియించుచుందు
క్షణము నిలువక దినములు గడపుచుందు
ఏలనో సతము పరుగులెత్తుచుందు
స్వప్రయోజనమునకొ! స్వజనము కొరకొ!

బంధములు కానరానట్టి బ్రతుకులెన్ని?
బంధములు కోర్కెల ప్రతిరూపములు గావె!
శాంతమే యోగ్యమెప్పుడు స్వాంతమునకు
స్వర్గమందైన కోర్కెలు వలదు నాకు

COMMENTS